


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేటలో జాతీయస్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహించడానికి అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌బాబు, జిల్లా అధ్యక్షులు పాల సాయిరాంలు అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న 25వ జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు అండర్ 21 తెలంగాణ రాష్ట్ర జట్టును సిద్దిపేటలో శనివారం ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సిద్దిపేటలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. ఈ టోర్నీ ముగింపు సమావేశంలో సిద్దిపేటకు వాలీబాల్ అకాడమీ కావాలని మంత్రి హరీష్‌రావును కోరినట్లు వారు తెలిపారు. దీంతో మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని సిద్దిపేటలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. జాతీయ పోటీలలో పాల్గొనడానికి ఎంపికైన జట్టు మధ్యప్రదేశ్‌లో నిర్వహించే వాలీబాల్ టోర్నీలో పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేటలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేయించిన మంత్రి హరీష్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సమస్య పోలీస్ అధికారులతో పరిష్కారం అవుతుందా?

**హుస్నాబాద్,డిసెంబరు3,ప్రభాతవార్త :** హుస్నాబాద్ మెట్టప్రాంతానికి జలవనరులను తరలించాలంటే ఇక్కడి నిర్వాసిత రైతాంగంతో చర్చించి సమస్యను పరిష్కరిస్తారా లేకుంటే నాలుగుగోడల మధ్య పోలీసులు, అధికారయంత్రాంగంతో సమావేశమైతేనే సమస్యకు పరిష్కారం దొరుకు తుందా అని హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట మండలం కపూరేనాయక్‌తండ గ్రామ సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన హుస్నాబాద్ విలేఖరులతో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాంత ముంపు రైతాంగంతో ఎలాంటి చర్చలు జరపకుండా అధికారులు పోలీసులతో సమావేశమైతే ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనిపిస్తోందని సంతోష్ అన్నారు.మళ్ళీ రైతాంగంపై దాడి చేయాలనే తలంపుతోనే ఈ అధికారులు పోలీసులతో సమావేశమయ్యారని సతీష్ కుమార్ తీరును తప్పుబట్టారు.అన్నదాతలపై దాడులను సాగిస్తే సమస్యకు పరిష్కారం లభ్యం కాదని వారితో మంచి వాతావరణంలో చర్చిస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని హితవు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతాంగంతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలి.



గీత కార్మిక సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

## కల్లు గీత కార్మిక సంఘం కృషి ఎనలేనిది

### కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ

**కొండపాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో కల్లు గీత కార్మిక సంఘం కృషి ఎనలేనిదని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అన్నారు. మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం 65వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం గీత కార్మిక సంఘం జెండాను అవిష్కరించారు. అనంతరం కెజీకెఎస్ గ్రామ అధ్యక్షులు నరిగొప్పుల లింగంగౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో నైజాం నవాబు జమీందారులు విధించిన పన్నుల విధానానికి వ్యతిరేకంగా అలాగే ఎపిలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా కల్లు గీత కార్మిక సంఘం నాడు పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. కల్లు గీత వృత్తిని పిడిస్తున్న ప్రభుత్వ విధానలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించడం జరగుతుందన్నారు. వేలం పాట రద్దు, మహిపుజ్ విధానం తీసివేయాలని, నౌకరీ నామ రద్దు చేయాలని సొసైటీలను టిఎఫ్‌టి లాను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదానికి గురైన గాయపడిన గీత కార్మికులకు ఎక్సిగ్రేసియా చెల్లించాలన్నారు. కార్మికులపై పన్ను భారాన్ని రద్దు చేయాలని పట్టేదారుల అగడాలు అరికట్టాలన్నారు. పోరాటాల ఫలితంగానే గీత కార్మికుల సమస్యలకు మోక్షం లభిస్తుందన్నారు. కల్లు గీత కార్మికుల ఉపాధి సామాజిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు వెంకటనర్సయ్య, గోపి, పెద్దంకుల శ్రీనివాస్‌గౌడ్, అరుణ్, బాలచందర్, నూనె కుమార్, సాయిబాబాగౌడ్, వాసరి లింగారావు, శేఖర్,శ్రీనివాస్, నవీన్, లింంగౌడ్, రమేష్‌గౌడ్,రాములుగౌడ్, నర్సింహస్వామి, రాజేందర్, బిక్షపతి, సీపీఎం నాయకుల బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో దొంగ అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ కమలాకర్

**తొగుట,డిసెంబర్ 3, ప్రభాతవార్త :** పగటి పూట ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేసిన దొంగను 24 గంటల్లో అరెస్టు చేసినట్లు తొగుట సీఐ కమలాకర్ తెలిపారు. అయన శనివారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన పోతుల భాస్కర్(32) పగటి పూట ఇంటి తాళలు పగలగొట్టి దొంగ తనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. లింగాపూర్ గ్రామంలో లింగంపల్లి మల్లేశం కూతురు పెళ్లి కోసం 15 రోజుల క్రితం బంగారు నగలు, నగదు తీసుకవచ్చి ఇంట్లో దాచి ఉంచారని తెలిపారు. ఇంటి పక్క వారు అసుపత్రిలో ఉన్న విషయం తెలుసుకున్న మల్లేశం అతని భార్య ఈనెల 1న అసుపత్రికి వెళ్లినట్లు వివరించారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి బట్టలు చిందరవందర చేయడంతో పాటు బంగారు వస్తువులు నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించకపోయారని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే ముత్యమైన ఎల్లయ్యకు చెందిన బంగారు అభరణాలు దొ ంగిలించుకపోయినట్లు బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల అదేశాల మేరకు త్వరగా కేసు చేధించడానికి రెండు టీములు తయారు చేసి గాలింపు చేపట్టినట్లు తెలిపారు. పోతుల భాస్కర్ మండల పరిధిలోని వెంకట్రావుపేట చౌరస్తాలో అనుమాన స్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని విచారించగా లింగాపూర్‌లో దొంగతనం చేసినట్లు అంగీకరించారని తెలిపారు. అతని జేబులు తనిఖీ చేయగా బంగారు వస్తువులు, నగదు లభించినట్లు వివరించారు. గతంలో భాస్కర్ రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో దొంగతనాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని వివరించారు. దొంగ నుంచి బంగారు వస్తువులు, నగదు స్వాధీనం చేసుకుని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. 24 గంటల్లో దొంగతనాల కేసును చేధించడంలో ముఖ్యపాత్ర వహించిన తొగుట సీఐ కమలాకర్, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి,కానిస్టేబుళ్లు రాకేష్, కిషన్, తిరుపతి,సుమన్, హోంగార్డు కరుణాకర్‌లను గజ్వేల్ ఏసీపీ రమేష్ అభినందించి రివార్డు కోసం కమీషనర్‌కు ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలిపారు.

## మహబూబ్ సాగర్ చెరువును శుద్ధి చేయించాలి

### -జేసి రాజర్షిషాకు డివైఎఫ్ఐ వినతి

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** మహబూబ్‌సాగర్ చెరువును శుద్ధి చేయించి సుందరంగా తీర్చాలని అదనపు కలెక్టర్ రాజర్షిషాకు డివైఎఫ్ఐ నాయకులు శనివారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఖాజా ఈర్సదోద్దిన్ మాట్లాడుతూ పట్టణంలోని చెరువు పరిసరాలు, చెరువులో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో నిండుకుందని, చెరువు పరిసరాలు దుర్వాసనతో ముక్కుపుటలదిరేలా దుర్గందం వెదజల్లుతోందని విచారం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపంతో చెరువులో వ్యర్ధపదాలు వెదజల్లుతున్నారని వాపోయారు. చెరువుపై వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చెరువును వీక్షించేందుకు వచ్చే ప్రజలకు మనశాంతిగా కాలక్షేపం చేసేలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సిద్ధిపేటలోని కోమటి చెరవులా మహబూబ్‌సాగర్ చెరువును సుందరీకరణ చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందచేశారు.



జెసి రాజర్షిషాకు వినతి పత్రం అందచేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

## అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో

# గుణాత్మక మార్పును తెచ్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నిరుద్యోగ యువత నిర్మాణ నైపుణ్య శిక్షణ సంస్థ ద్వారా అవకాశాలు అందిపుచ్చుకొని జీవితంలో గుణాత్మక మార్పును తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కెసిఅర్ నగర్‌లో ప్రభుత్వ సహకారంతో ఎల్‌అండ్ టీ సంస్థ నిర్వహిస్తున్న నిర్మాణ నైపుణ్య శిక్సన సంస్థను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. అనంతరం శిక్షణ తీసుకునేందుకు అభ్యర్థుల ఎంపిక విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిఎంలు, డిపిఎంలు, టిఎంసీ, సీఓ, అర్‌పీ, మెప్మా, డీఅర్డీఎ అధికారులకు ఓరియంటెషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సూచనల మేరకు రూ.5 కోట్లతో సిద్దిపేటలో తొలిసారిగా ఎల్‌అండ్ టీ సంస్థ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంస్థ శిక్షణ ద్వారా ఎంతో మందికి ఉపాధి మార్గాలు లభిస్తాయన్నారు. మూడు నెలల శిక్షణ తర్వాత ఎల్‌అండ్ టీ సంస్థ నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఇతర నిర్మాణ సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎల్‌అండ్ టీ సంస్థ వారిచే సర్టిఫికెట్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ఎన్‌ఎస్డీసి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. హాస్టల్‌లో వసతితో పాటు భోజనం పెట్టి మూడు నెలల శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అధికారులు గ్రామాల్లో ప్రచారం చేసి ప్రతి ఒక్కరూ 5 గురిని ఎంపిక చేయాలన్నారు. ప్రతి బ్యాచ్‌లో వంద సీట్లు ఉంటాయన్నారు. అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురుషులకు మాత్రమే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్లబింగ్,ఎలక్ట్రికల్, ఫామ్ వర్క్, మేస్త్రీ, బార్ బెండింగ్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్లబింగ్,ఎలక్ట్రికల్ కోర్సులలో ఐటిఐ మిగితా కోర్సులకు చదవడం రాయడం ఉంటే సరిపోతుందన్నారు. ప్రోగ్రామ్ నోడల్ అఫీసర్‌గా డిఅర్డీఎ పీడీ గోపాల్‌రావును నియమించారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌అండ్ టీ సంస్థను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

# గుర్తు తెలియని వాహనం ఢీ.. టాటాఏసీ పల్టీ

## -ఒకరు మృతి.. పలువురికి తీవ్ర గాయాలు



సంఘటన స్థలంలో టాటాఏసీ




క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్

**వెల్దుర్తి, డిసెంబర్3 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో టాటాఏసీ పల్టీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన మాసాయిపేట పరిధిలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం.. వర్గల్ మండలం నాచారం గ్రామానికి చెందిన నంబి సురేష్ భావమర్ది కొడుకు పుట్టువెంట్రుకల కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులతో పాటు తూప్రాన్ మండలం దండుపల్లికి చెందిన బంధువులు కలిసి శుక్రవారం పాపన్నపేట మండలం ఏడుపాయల దేవస్థానానికి వెళ్లడం జరిగింది. పుట్టు వెంట్రుకల కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణం శనివారం ఉదయం 4.00 గంటలకు బయల్దేరగా మాసాయిపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియన వాహనం ఢీకొట్టడంతో టాటాఏసీ పల్టీ కొట్టింది. అందులో ఉన్న నంబి సురేష్ తలకు తీవ్ర గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అందులో ఉన్న 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసుల సహకారంతో తూప్రాన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కొంత మంది క్షతగాత్రులను సికింద్రాబాద్‌లోని రష్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంఘటన విషయం తెలుసుకున్న మెదక్ జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నంబి ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట పోలీసులు తెలిపారు.

# నూతన నిజాంపేట మండలం ప్రారంభోత్సవం

**నారాయణఖేడ్, కల్వేర్, డిసెంబర్ 3 ప్రబాతవార్త:** రానున్న కొద్ది రోజుల్లో గోదావరి నీళ్లతో నారాయణఖేడ్ తాలుకా లోని ప్రజలకు నీరందించి సాగునీటితో పంటలు పండించుకోవ్వచ్చని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరిష రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా నిజాంపేట నూతన మండలాన్ని ప్రారంభించారు. రూ.కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేసి భూమి పూజ మంత్రి హరిష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరిష్‌రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదూరుచూస్తున్న నిజాంపేట వాసుల కల నేరవేరిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రూ.200 పెన్షన్ ఉండేదని తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కొక్కరికి రూ.2016 పెంచిన ఘనత తెరాస ప్రభుత్వానిదే అన్నారు. తెరాస ప్రభుత్వం రైతుల కొరకు రైతు బీమా, రైతు బంధు, ఒంటరి మహిళ, మిషన్ భగీరథ, ఇలా ఎన్నో పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో గతంలో ఒక గురుకుల పాఠశాల మాత్రమే ఉండేదని ప్రస్తుతం బీసీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదే అన్నారు. గురుకులంలో ఒక్కో విద్యార్థికి చదువుకునేందుకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తుందన్నారు. కాగా నారాయణఖేడ్ ప్రాతంలో రైతులు పంటలు పండించిన ఆమ్ముకునేందుకు మార్కెట్ యార్డులు లేక పక్క రాష్ట్రాలైన బీదర్, మహారాష్టాలకు తీసుకువెళ్లేవారని ఇపుడు తెరాస ప్రభుత్వ ం వచ్చిన తర్వాత నారాయణఖేడ్‌లో మార్కెట్ యార్డు, ప్రతి మండల కేంద్రాల్లో మిని మార్కెట్ యార్డులు ప్రారంభించి రైతులు పండించిన ధాన్యాన్ని ఆమ్ముకునేందుకు మార్కెట్ యార్డులు ప్రారంభించిందన్నారు. రైతులు అమ్మిన ధాన్యాం మూడు రోజుల్లోనే వారి అకౌంట్లో నేరుగా డబ్బులు జమచేసి ఆదుకుంటున్న ఘనత మన తెరాస ప్రభుత్వానిదే అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులకు మోసం చేసిన ఘనత బిజేపీ ప్రభుత్వానిదే అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరిష్‌రావు

త్వరలోనే స్వంత స్థలం ఉన్న వారికి ప్రభుత్వం సొంత బేడ్‌రూమ్‌లు నిర్మించుకోవడానికి ఇళ్ల మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో గత కాంగ్రెస్ నాయకులు ఓట్లు దండుకున్నారే తప్ప అభివృద్ధి ఏమి చేయలేదని అన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. త్వరలోనే తడ్కల్‌ను కూడా నూతన మండలం ఏర్పాటు చేసి ఆయా గ్రామాల ప్రజల కల నేరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీపటేల్, ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి,అదనపు కలెక్టరు రాజర్షి, ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, డీఎస్పీ బాలజీ, నిజాంపేట తహాశీల్దార్ మధన్, ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, నిజాంపేట సర్పంచ్ జగదీశ్వర్‌చారి, అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మారణాయుదాలతో సంచరించిన వ్యక్తుల అరెస్టు

### -మారణాయుదాలు, వాహనాలు స్వాదీనం

**జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఓ వ్యక్తిని హత్య చేసేందుకు మారణాయుదాలతో తిరిగాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులను జహీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని రామాండ్‌కు పంపిన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయ. శనివారం పట్టణానికి చెందిన మహ్మద్ గౌస్ (40) అందించిన ఫిర్యాదు మేరకు శుక్రవారం రాత్రికి 8 గంటల ప్రాంతంలో భరత్‌నగర్ కాలనీకి చెందిన మహ్మద్ ఖదీర్, కదీర్ , నసీర్, ఆసీఫ్, జాకీర్‌లు స్కార్పియో, బుల్లెట్ బండిపై మారణాయుదాలతో జహీరాబాద్ పట్టణంలోని ఫయాజ్‌నగర్ కాలనీలో మహ్మద్ గౌస్‌ను హత్య చేసేందుకు మహ్మద్ గౌస్‌ను వెతుకులాడుతూ కాలనీలో తమ వెంట తెచ్చుకున్న మారణాయుదాలతో తిరిగాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. కాలనీ వాసులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా ఖదీర్ అక్కడి నుంచి బుల్లెట్ వాహనంపై పారిపోగా మిగతా వారు తమ వెంట తెచ్చుకున్న మారణాయుదాలను స్కార్పియో వాహనంలో వదిలేసి తమ కాళ్లకు పనికల్పిం చారన్నారు.



పోలీసుల అదుపులో మారణాయుదాలతో తిరగిన వ్యక్తుల దృశ్యం

సదరు విషయాన్ని పట్టణ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయగా విచారించిన పోలీసులు సదరు వ్యక్తులను, స్కార్పియో, బుల్లెట్ వాహనాలను, మారణాయుదాలైన కత్తులు, గొడ్డళ్లు, చాకులు స్వాదీనం చేసుకుని బాధ్యులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. సదరు వ్యక్తులపై రౌడిషీట్లు తెరుస్తామని ఎస్ఐ కె శ్రీకాంత్ వివరించారు.




దివ్యాంగుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్‌చంద్

## దివ్యాంగులు ఏ సమస్యనైనా చిరునవ్వుతో ధైర్యంగా ఎదుర్కుంటారు

### -మెదక్ జిల్లా జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్‌చంద్

**మెదక్ అర్బన్, డిసెంబర్3 ప్రభాతవార్త:** దివ్యాంగులు ఎంతో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తారని, వికలాంగత్వం మీకు కాదని, అంతా మాకు తెలుసన్న వారికని, నిజ జీవితంలో సకలాంగులకన్నా మీరే హీరోలని మెదక్ జిల్లా జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్‌చంద్ అన్నారు. ఏ సమస్యనైనా చిరునవ్వుతో ధైర్యంగా ఎదుర్కుంటారని, మీరే మాకు స్ఫూర్తి అని అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం మహిళా శిశు సంక్షేమ వాఖ ఆధ్వర్యంలో స్థానిక బోధన్ చౌరస్తా నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు నిర్వహించిన దివ్యాంగుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులకు చిన్నచూపు ఉందని, అంటరాని వారిగా చూస్తున్నారని కొన్ని దివ్యాంగ సంఘాల ప్రతినిధులు తమ ఉపన్యాసంలో ప్రస్తావించిన విషయాలను గుర్తు చేస్తూ దేవుడు మీకు అపారమైన శక్తి ఇచ్చాడని, ఎవరేమనుకున్నా లక్ష్య సాధన దిశగా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలన్నారు. న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా న్యాయ సేవా సమితిని సంప్రదించి తెల్ల కాగితంపై దరఖాస్తు ఇస్తే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామన్నారు. వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించినవారు ఉన్నారని, అదే స్ఫూర్తి పట్టుదలతో ముందుకెళ్లాలని, అందుకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. తద్వారా ప్రత్యేక సిబ్బంది ఉంటారని, మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు అవకాశముంటుందన్నారు. 2016 చట్టం ద్వారా వికలాంగుల కోసం ఉన్న హక్కులపై శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభవృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీఆర్‌డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 8,734 మంది దివ్యాంగులకు ప్రతి నెల ఆసరా పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరంలో 24 సదరం క్యాంపులు నిర్వహించి 1410 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన 540 మందికి వికలాంగత్వ సర్టిఫికెట్లను అందించామన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద 1532 వికలాంగులకు జాబ్‌కార్డులు అందించి 38 వేల పనిదినాలు కల్పించామన్నారు. వివిధ వృత్తుల్లో వృత్తి నైపుణనయ శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో జరిగిన పరుగు, జావెలిన్ త్రోలో గెలుపొందిన కవిత, ప్రసాద్, ట్రై సైకిల్ రేస్‌లో విజేత యాదగిరి, నవీన్‌లకు అదనపు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో జరిగిన పరుగు పందెం, షాట్‌పుట్, ట్రై సైకిల్ రేస్, జావెలిన్ త్రో, చెస్, క్యారం వంటి ఆటల పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ విజేతలకు ప్రశంసా పత్రం, బహుమతులను అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సైదులు, డీఈవో రమేష్ కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిరా, వివిధ దివ్యాంగుల సంఘాల నాయకులు అశోక్, స్వామి, రియాజుద్దీన్, సాయిలు, యాదయ్య, సంతోషి, సీడీపీవోలు, ఏపీఎంలు తదతరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఖో-ఖో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల దృశ్యం

**పుల్కల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ఈ నెల 9, 10, 11వ తారీఖులలో జరిగే రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు గొంగ్లూర్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పిఇటి కె నాగాగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల నుంచి దుర్గా భవాని,పి శానిలీ, బి దీపికలు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమార్ అభినందించారు.



అచ్చంపేట పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేస్తున్న ఎంఇఓ బుచ్యానాయక్ తదితరులులల

## అచ్చంపేట పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**నర్సాపూర్,డిసెంబర్ 3 .ప్రభాతవార్త.** మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వేచ్ఛ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఎండి. గౌరిశంకర్,సిఈఓ రూప అధ్వర్యంలో బ్యాగుల పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి ఎంఇఓ బుచ్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఇఓ బుచ్యానాయక్ చేతుల మీదుగా అచ్చంపేట పాఠశాలలోని విద్యార్థులందరికి బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు చేయడం అబినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ బుచ్యానాయక్ తో పాటు స్వేచ్ఛ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఎండి. గౌరిశంకర్,సిఈఓ రూప, నోడల్ ఆఫిసర్ చంద్రశేఖర్, ప్రధానోపాద్యాయులు రమేశ్,ఎస్ఎంఎస్ చైర్మన్ మల్లేషం, ఉపాధ్యాయులు చెన్నా, సత్యనారాయణ, బేండ్ల,పుణ్యవతి,పిఎస్ శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి

**నర్సాపూర్,డిసెంబర్ 3 .ప్రభాతవార్త.** నర్సాపూర్ పట్టటణంలో శనివారం నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో తెలంగాణా కోసం అమరుడైన శ్రీకాంతాచారి 13 వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అమరుడు శ్రీకాంతాచారి మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు అయ్యాడని అన్నారు తెలంగాణా రాష్ట్ర సాధనకై ముందడుగు వేసి తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి అని కొనియాడారు ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కమ్మరి కృపాచారి,సదానంద్‌చారి, అంజయ్యాచారి, దశరథచారి, నరేందర్ చారి,శ్రీరాములుచారి, లింగంచారి, నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులపాల్గొన్నారు

## హుస్నాబాద్ ఆసుపత్రిలో మోకాలి శస్త్రచికిత్స విజయవంతం



హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి మోకాలి శస్త్రచికిత్స విజయవంతం

**హుస్నాబాద్,డిసెంబరు3,ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సామాజిక ఆరోగ్య కేంద్రంగా రూపుదిద్దుకున్న ఆసుపత్రిలో శనివారం అరుదైన శస్త్రచికిత్సను నిర్వహించారు.ఆయుష్మాన్‌భారత్,ఆరోగ్యశ్రీ కింత ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు.హుస్నాబాద్ బిసి కాలనీకి చెందిన తిప్పట్ల రాజయ్య అనే 61సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తికి హుస్నాబాద్ ఆసుపత్రి సూపరిండెంట్ వి రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎముకల వైద్యనిపుణులు ఎ వెంటరితీష్ ఈ శస్త్రచికిత్సను నిర్వహించారు.ఇందులో మత్తు వైద్యులు రాఘవేంద్ర సమక్షంలో శస్త్రచికిత్సను నిర్వహించారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలి : ఎమ్మెల్యే

**కొల్చారం, డిసెంబర్3 ప్రభాతవార్త:** రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాణ్యతతో కూడిన విత్తనాలను, ఎరువులను అందించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. కొల్చారం మండలం దుంపలకుంట చౌరస్తాలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ మంజుల కాశీనాథ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు విస్నువర్ధన్‌రెడ్డిలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ప్రొపైటర్ రాజాగౌడ్ దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరిశంకర్, ఫైతర ఎంపీటీసీ ఎల్లయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి శ్వేత, ముత్యంగారి సంతోష్ కుమార్, యాబన్నగారి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే ముమ్మరంగా వాహనాల తనిఖీ : ఎస్సై



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్

**కొల్చారం, డిసెంబర్3 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌తో పాటు, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనదారులు వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించాలని తెలిపారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నాయని, వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఏఎస్ఐ తారాసింగ్, సిబ్బంది దత్తు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ విడుదల

కార్నింగ్ సంస్థ తన సరికొత్త గ్లాస్ వినూత్నతకార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2ను ఆవిష్కరించింది. కార్నింగ్ తన కార్నింగ్ గొరి ల్లా గ్లాస్ పోర్ట్‌ఫోలియోను విస్తరించడం ద్వారా గ్లాస్ ఉప యో గదాల పరిధి పెంచుతూనే ఉంది. కొత్త గ్లాస్ కంపో జిషన్ తో గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 గొరిల్లా గ్లాస్ విక్టస్ స్క్రాచ్‌రెసిస్టెన్స్‌ను సంరక్షిస్తూనే ప్రపంచంలోనే అత్యంత ఉన్నె తంగా ఇంజ నీరింగ్ చేయబడి కాంక్రీటు వంటి కఠినమైన ఉపరితలాలపై మెరుగైన డ్రాప్ పనితీరును అందిస్తోంది.

## స్వర్ణకారులను గుర్తించి సబ్సిడీ రుణాలు, విశ్వకర్మ బంధు పథకాలను అమలు చేయాలి

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారం సంఘం నిర్ణయం మేరకు తెలంగాణలో కార్పోరేట్ షాపులు నగరాల నుండి జిల్లాలకు, మండలాలకు వ్యాప్తి చెందటం వల్ల స్వర్ణకార వృత్తి కోల్పోయి అప్పుల బాధలతో స్వర్ణకారుల కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పట్టణ స్వర్ణకారం సంఘం అధ్యక్షులు చదువుల రమేష్‌చారి, ప్రధాన కార్యదర్శి చెన్నోజు కృష్ణాకుమార్‌లు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలో తెలంగాణ అమర వీరుడు శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కుల వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్న స్వర్ణకారులను ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇకనైనా ఈ ఆత్మహత్యలు ఆగాలంటే ప్రభుత్వం స్వర్ణకారులను గుర్తించి సబ్సిడీ రుణాలు, విశ్వకర్మ బంధు పథకాలను అమలు చేయాలన్నారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మామిడి ప్రభాకర్, చీకోడు నాగరాజు, దామరాంచ చంద్రమౌళి, జగన్, బ్రహ్మచారి, నరసింహచారి, వెంకట్, వినయ్, సుంకోజు బ్రహ్మచారి, మూత్యూరి లక్ష్మీకాంతం చారి, ఉపేందర్, నాగేందర్‌చారి, సుంకోజు రాజు, శ్రీనివాస్, అనంతోజు శ్రీనివాస్, మూత్కూరి పాండురంగాచారి, కృష్ణ, స్వర్ణకారం సఘం, జ్యూవెలరీ అసోసియేషన్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, రాచపల్లి శ్రీనివాస్, పూర రవి, జేఎల్ శ్రీనివాస్, చెన్నోజు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో టిడిపి అధికారలోకి రావడం ఖాయం

**-తెలుగుదేశం పార్టీ మెదక్ పార్లమెంట్ ఆరనగనైజింగ్ సెక్రటరీ మల్లేశంగౌడ్**



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు మల్లేశంగౌడ్

**కొల్చారం, డిసెంబర్3 ప్రభాతవార్త:** 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ మెదక్ పార్లమెంట్ ఆరనగనైజింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశంగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని అన్నారు. నేడు సామాన్య ప్రజలు నిత్యావసర సరుకులు కొనలేని దుస్థితి నెలకొందని, ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంతో పాటు, ఉమ్మడి మెదక్ జిల్లాలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని మల్లేశంగౌడ్ స్పష్టం చేశారు.

## జిల్లాలోని 11 దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**మెదక్ అర్బన్, డిసెంబర్3 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలోని 11 దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామాయంపేటలోని మహంకాళి దేవాలయం, శివ్వంపేట మంలం సికింద్లాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం, రామాయంపేట మండలం చల్మేడలోని శ్రీ తిరమలనాథ వెంకటేశ్వర స్వామి దేవాలయం, హవేళిఘనపూర్ మండలం తొగిటలోని శ్రీ రామాలయం, శివ్వంపేట మండలం దొంతిలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం, కొల్చారం మండలం కిష్టాపూర్ శ్రీ రామాలయం, నర్సాపూర్‌లోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం, రామాయంపేట మండలం రైలాపూర్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లోని శ్రీ రామప్ప స్వామి దేవాలయం, హవేళిఘనపూర్ మండలం ముత్తాయికోటలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకాలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఫారం-2లో ఈ నెల 20 లోగా హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్/ఉపకమీషనర్‌కు దరఖాస్తు చేసుకోవలసందిగా ఆయన సూచించారు. వివరాలకు సంగారెడ్డిలోని తమ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా సుధాకర్ సూచించారు.

## పల్లెలను శుభ్రంగా ఉంచాలి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** గ్రామాలలో మురికి నీటా కాలువలను ఎప్పటికప్పుడు పరిశ్రుంగా ఉంచాలని డీపీవో తరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధి చందంపేట గ్రామంలో ఆయన పర్యటించి సమస్యలపై ఆరాతీశారు. అండర్‌గ్రౌండ్ మురికి కాలువ ఉన్న గ్రామం చందంపేట అని, ప్రయోగాత్మాకంగా నిర్మించామని, విజయవంతం అయితే ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతామని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో గిరిధర్ రెడ్డి, సర్పంచ్ శ్రీలత, పాలక వర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యతో బాద పడుతూ ఆసుపత్రి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధి ఖాజాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన ముచ్చర్ల బాబు(38) గత కోంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాదపడతూ మద్యానికి బానిస అయ్యాడు. గురువారం తీవ్ర అస్వస్థకు గురికాగా, మెదక్ ఏరియా ఆసుపత్రికి, అటునుండి భాగ్యగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఉదయం చికత్స పొందుతూ ముచర్ల బాబు మృతు చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, కోడుకు, కూతురులు ఉన్నారు. మృతుని సోదరుడు స్వామి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. బాబు కళ్లను దానం చేయాలని అక్కడి వైద్యులు కుటుంబసభ్యులను కోరగా వారు అంగీకరించారు. తాను మరణిస్తూ మరో ఇద్దరికి కంటి చూపును అందించిన బాబు కుటుంబసభ్యులను ఎంపీటీసీ బాచుపల్లి యాదగిరి, గ్రామస్తులు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన శ్రీజ తండ్రి రమేష్ కోన్ని నెలల క్రితం అనారోగ్య సమస్యతో బాదపడుతూ మృతిచెందాడు. భర్త మరణాన్ని తట్టుకోలేని మంజూల ఆనారోగ్య సమస్యతో బాదపడుతూ మంచానికే పరిమితి అయింది. పదవ తరగతి చదివి, ఇంటర్‌లో చేరి చదవు మద్యలో వదిలేసి కటుంబ బాద్యతను మోస్తు బిడీలు చుడుతూ కుటుంబాన్ని నెట్టుకు వస్తుంది శ్రీజ. గ్రామస్థులు ఈ విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా శనివారం శ్రీజ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీ మండల అధ్యక్షుడు రమణ, వైస్ ఎంపీపీ సత్యనారా యణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతుతోనే రెవెన్యూ డివిజన్ సాధ్యం

**రామాయంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్తః** స్థానిక ప్రజల మద్దతుతోనే రెవెన్యూ డివిజన్ సాధ్యమవుతుందని అఖిలపక్ష నేతలు అన్నారు. మలిదశ రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఉద్యమ కార్యక్రమంలో బాగంగా శనివారం నాడు పట్టణంలోని ప్రతి వ్యాపారస్తుడి దగ్గరికి వెళ్లి రామాయంపేటకు రెవెన్యూ డివిజన్ ఎందుకు అవసరమో, రెవెన్యూ డివిజన్ వస్తే ఏం లాభం చేకూరుతుందో వివరించే కరపత్రాన్ని ప్రతి ఒక్కరికి అందజేసి వారి మద్దతు కోరడం జరిగింది. అలాగే తొలిదశ రామాయంపేట రెవెనూన డివిజన్ ఉద్యమం గురించి వ్యాపారస్తులకు వివరించి మంత్రి హరీష్‌రావు గారి హామీ మేరకే ఉద్యమాన్ని విరమించినామని మంత్రి హామీ ఇచ్చి మోసం చేశారని మంత్రితో పాటు స్థానిక ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవకపోవడంతోనే ఈరోజు మళ్లీ ఉద్యమం మొదలు పెట్టాల్సిన అవసరం ఏర్పడించదని వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 183 రోజులు గతంలో ఉద్యమ చేశామని వివరించడం జరిగింది. రామాయంపేట గత చరిత్రను తీసుకుంటే సుమారుగా 40 సంవత్సరాల క్రితమే పరిపాలన సులభం కొరకు తాలూకా స్థాయిని తొలగించి ఒకప్పుడు రామాయంపేటకు అన్యాయయం జరిగితే, 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో రామాయంపేటను తొలగించి రెండవసారి అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట అఖిలపక్షం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాసాయిపేటలో ఘనంగా వికలాంగుల దినోత్సవం

**వెల్దుర్తి, డిసెంబర్3 ప్రభాతవార్త:** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన మాసాయిపేటలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరుపుకున్నారు. నాయకులు శివమల్లు యాదవ్, మధుబాబుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మహోన్నతమైన ఉద్యమం జరుగుతుందని, వికలాంగులకు పింఛన్‌ను రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. వికలాంగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సర్పంచి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధనకు వారికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, ఉప సర్పంచి నాగరాజు, వికలాంగులు రాములు, సత్తయ్య, శివరాములు పలువురు పాల్గొన్నారు.

## హుమ్నాపూర్‌లో నూతన బిసి కమిటి ఏర్పాటు

**న్యాల్‌కల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని హుమ్నాపూర్ గ్రామంలో శనివారం బిసి నూతన కమిటిని ఏర్పాటు చేసినట్లు సంఘం మండల అధ్యక్షులు బోజగొండ శివరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ కమిటి అధ్యక్షులుగ లావేష్ పాటిల్, ఉపాధ్యక్షులుగా నర్సింలుయాదవ్, కార్యదర్శిగా మల్లికార్జున్ రాంశెట్టి, సహాయ కార్యదర్శిగా మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శిగా కొండ కిరణ్ కుమార్, కార్యనిర్వాహక అధికారిగా శ్రీనివాస్, పత్రిక ప్రముఖ్‌గా పరమేశ్, దత్తు యాదవ్, సతీష్, వినోద్‌కుమార్, యాదవ్‌లను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో పండ రి, నాగప్ప, రాజు యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పట్ల చిన్నచూపు తగదు

**పాపన్నపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త:** వికలాంగుల పట్ల చిన్నచూపు తగదని పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమావత్ హరిసంగ్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని వికలాంగులకు పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఐఈఆర్‌ఆ పి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశం, జంగం వీరేశం, స్వామి, సుభాష్, రమేష్ చౌదరి, శశికుమార్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేస్తా : సర్పంచ్

**నాగల్‌గిద్ద, డిసెంబరు 3, ప్రభాతవార్త :** విద్యాభివృద్ధికి శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని మండలంలోని కరస్‌గుత్తి సర్పంచ్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం గ్రామంలోని పాఠశాలలో నిర్మించిన అదనపు గదులకు మరమ్మత్త పనులు పూర్తచేసి సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రరావు, ఉప సర్పంచ్ ఇందమ్మ శివరాజ్, నాయకులు గురుస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**మనూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని అతిమ్యాల గ్రామానికి చెందిన పలువురికి శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. గ్రామానికి చెందిన ఇస్మాయిల్ భార్య షకీర్‌మైబు బీకి 16వేలు, సలావొద్దిన్ భార్య హీన బేగంకు 16వేలు, గాలప్ప భార్య మాణెమ్మకు 20 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, అతిమ్యాల సర్పంచ్ నర్సింలు, నారాయణ ఖేడ్ ఎంపిపి తనయులు రమేష్ చౌహాన్, నాయకులు రజప్ప, నర్వ రాజు, యువత విభాగం నాయకులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సురెన్సు చెక్కును అందజేత

**జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని రాంనగర్‌కు చెందిన టిఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్త కడమంచి వెంకటేష్ ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో కుటుంబ సభ్యులకు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శనివారం ఇన్సురెన్సు చెక్కును అందచేశారు. పార్టీలో సభ్యత్వం ఉండి ప్రమాదవశాస్తు కానరాని లోకాలకు చేరిపోతే పార్టీ తరఫున 2లక్షల రూపాయలు అందిస్తారు. ఇందులో భాగంగా పార్టీలో సభ్యం ఉన్న వెంఎకటేశ్ ప్రమాదంలో మృతి చెందడంతో పార్టీ తరఫున 2లక్షల రూపాయలను వెంకటేశ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, యువ నాయకులు మిథున్‌రాజ్, పట్టణ యువత అధ్యక్షులు కళ్లెం రవీందర్, వార్డు అధ్యక్షులు మొహమ్మద్ జాకీర్, సిరాజుద్దీన్, కళ్లెం చంద్రయ్య, కళ్లెం శివ, మహ్మద్ యూనిస్, రత్నం, వెంకట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఓటరు నమోదు కేంద్రాలు ప్రారంభం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 3, ప్రభాతవార్తః** రామాయంపేట మున్సిపాలిటీ లో ఓటర్ నమోదు కేంద్రాలు శనివారం నాడు ప్రారంభించారు. 14 పోలింగ్ బూతులో సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాగా ఈ సెంటర్లను స్థానిక తహాశీల్దార్ మన్నన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బూతులలో వార్డు ఆఫీసర్లు, అంగన్‌వాడి టీచర్లు సమయానికి హాజరుకావాలని సూచించారు. అలాగే దరఖాస్తుదారుల నుండి సరైన వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఐ రాజు, వార్డు ఆఫీసర్ శివరాజు, అంగన్‌వాడి టీచర్ పద్మ, మున్సిపల్ సిబ్బంది కాలేరు ప్రసాద్‌రావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ సంస్థలపై స్వర్ణకారుల నిరసన ర్యాలీ

**తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 3, ప్రభాతవార్తః** కార్పోరేట్ సంస్థల ఏర్పాటు పై రామాయంపేట స్వర్ణకారులు నిరసన ర్యాలీ చేపట్టారు. శనివారం నాడు స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి నెమలి శ్రీనివాస్ ఆద్వర్యంలో పట్టణంలోని స్వర్ణకారులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి స్థానిక తహాశీల్దార్ మన్నన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలు వచ్చి గ్రామీణ ప్రాంతాల్లోన్ని స్వర్ణకారులకు ఉపాధి లేకుండా పోతుందని, అందువల్ల ఎంతో మంది స్వర్ణకారులు కుటుంబాలు పోషించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సరంలో సుమారు 50 కుటుంబాలు పనులు లేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాలలో ఉండే కార్పోరేట్ వ్యాపార సంస్థలు పట్టణాలలో, గ్రామీణ ప్రాంతాలలో కూడా వెలువడడంతో ఇక్కడ చిన్నా, చితక పనులు చేసుకునే స్వర్ణకారులు పని లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి కార్పోరేట్ సంస్థల ఏర్పాటును ఆపాలని, స్వర్ణకారులకు ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షుడు సుంకోజు దామోదర్‌చారి, అధ్యక్షుడు ఎల్ది లక్ష్మీనారాయణ చారి, ముకుందం చారి, బాలచంద్రం, పూన రవి (కేరళ), శ్రీకాంత్, రమేష్‌తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**నిజాంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్తః** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రం టీచర్ బత్తుల రాజయ్య ఆద్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో వెంకటలక్ష్మి హాజరై మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం తరపున రావలసిన ప్రయోజనాలు అందే విధంగా కృషి చేస్తామని, దివ్యాంగులు తమకు తాముగా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుకు వెళ్లాలని, భవిత కేంద్రం ద్వారా ట్రావెలింగ్ స్కాలర్‌షిప్స్ వంటి సౌకర్యాలు ఉంటాయని, అధైర్యపడకుండా ప్రతి విషయంలో ముదడుగు వేయాలని తెలియజేసి దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగ కవిత, ఉపసర్పంచ్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య, సాగరిక, ఉపాధ్యాయులు రమేష్, బాలకిషన్, రాజయ్య, పాల్గొన్నారు.



పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్రాహ్మణసంఘం జిల్లా అధ్యక్షులు ,ప్రముఖ న్యాయవాది మధుశ్రీ శర్మ

## పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

**డిఎస్ఆర్ కళాశాల చైర్మన్ దుర్గేశ్వర్‌రెడ్డి**

**నర్సాపూర్,డిసెంబర్ 3 .ప్రభాతవార్త.** క్రమశిక్షణ కలిగి పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బ్రాహ్మణసంఘం జిల్లా అధ్యక్షులు ,ప్రముఖ న్యాయవాది శాస్త్రుల మధుశ్రీ శర్మ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని ఆనంద్‌గార్డెన్‌లో డిఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ దుర్గేశ్వర్‌రెడ్డి అద్వర్యంలో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుశ్రీశర్మ మాట్లాడుతూ విద్యార్థులు బట్టిపట్టి చదివే కంటేఇష్టపడి చదివితేనే చదివిన చదువులు అర్థమవుతాయని అన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చదువుపై శ్రద్ధవహించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరును తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం డిఎస్ఆర్ కళాశాల చైర్మన్ దుర్గేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూఇంటర్ విద్య ఎంతో కీలకమైనదని ఈదశలోనే తమ జీవితాలు ఎటువైపు వెళ్ళాలన్నది అధార పడి ఉంటుందన్నారు. తమ కళాశాలలో ప్రతి సంవత్సరం నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలుస్తున్నారని ఆయన తెలిపారు అనంతరం కళాశాల అధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలైన విద్యార్తులకు మరియు కళాశాల నుండి టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్బంగా విద్యార్థివిద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా పలువురిని అలరించాయి. ఈకార్యక్రమంలో మారుతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డిఎస్ఆర్ జూనియర్ కళాశాల లెక్చరర్‌లు శ్రీధర్‌గౌడ్, నాగేశ్, సుధీర్, విజేత, రేణుఖ, మధు, అభివర్ణిక, దినకర్ విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం



పెద్దచింతకుంటలోని జలహనుమాన్ఆలయంలో పూజలందుకుంటున్న శ్రీజలాంజనేయస్వామి

**నర్సాపూర్,,డిసెంబర్ 3 .ప్రభాతవార్త:.** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులైన పిల్లలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**ఎంఇఓ బుచ్యానాయక్**




వికలాంగులైన పిల్లలకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఓ బుచ్యానాయక్ తదితరులు

**నర్సాపూర్,డిసెంబర్ 3 .ప్రభాతవార్త.** వికలాంగులైన పిల్లలకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని నర్సాపూర్ ఎంఇఓ బుచ్యానాయక్ పేర్కొన్నారు. శనివారం వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మండల వనరుల కేంద్రం అవరణలోని భవిత సెంటర్‌లో వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈసందర్బంగా ఎంఇఓ బుచ్యానాయక్ ఈ కార్యక్రమానికి హాజరై న సందర్బంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులైన పిల్లలకు ప్రభుత్వం ప్రత్యేక విధ్యను అందిస్తుందని తెలిపారు. ఈ ప్రత్యేక విధ్యను మండల పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈమేరకు వికలాంగులైన పిల్లలు ప్రతిరోజు ఈ సెంటర్‌కు వచ్చిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా వికలాంగుల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో విజేతలైన వారికి ఎంఇఓ బుచ్యానాయక్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ బుచ్యానాయక్ తో పాటు ఎంఐఎస్ కోఆర్డి నేటర్ సుధాకర్‌గౌడ్, ఐఈఆర్‌పి స్వరూపరాణి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం

**నిజాంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్తః**

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం రోజున అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహిం చారు. ఈ మేరకు మండల ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, రెడ్డిశెట్టి రవీం దర్, రంజిత్, లింగంగౌడ్ గురుస్వాముల ఆద్వర్యంలో వీరమల్లు బాలయ్య స్వగృహంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంతో అత్యంత భక్తి శ్రద్దలతో మొదలయ్యే అయ్యప్పదీక్షను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, మణికంఠుని దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరారు. అయ్యప్ప భజన కీర్తనలతో మండల కేంద్రం ఆద్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం అయ్యప్పస్వాములు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అ కార్యక్రమంలో గురుస్వాములు పెద్దపైడి నవీన్‌రెడ్డి, గన్నారం వెంకటగౌడ్, యాదగౌడ్, ప్రదీప్‌రెడ్డి, నాయిని వెంకటేశం, మహిపాల్, గోపి, మధుగౌడ్, ఉదయ్, ఉదయ్‌గౌడ్‌తో పాటు ప్రజలుపెద్దఎత్తున పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న గిరిజన సంఘాల ప్రతినిధులు

## తెలంగాణలో సర్కార్‌ను కూల్చేందుకే మోదీ ఈడి,ఐటి దాడులు

**హుస్నాబాద్,డిసెంబరు3,ప్రభాతవార్త :** దేశంలోని తొమ్మిది రాష్ట్రాల్లో తమకు బలం లేకున్నా బ్లాక్‌మెయిలింగ్‌తో అక్కడి రాష్ట్రాలను కైవసం చేసుకున్న దేశంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చాలనే కుట్రతోనే శాసనమండలి సభ్యురాలు అయిన కల్వకుంట్ల కవితపై ఈడి ఐటి దాడుల ప్రక్రియను బూచిగా చూపుతూ కుట్రలు చేస్తోందని ఇది చూసి ఇక్కడి తెలంగాణ వాదులు ఎట్టి పరిస్థితిలోనూ చూస్తూ సహించబోరని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు.శనివారం నాడు హుస్నాబాద్ పట్టణంలో ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసుల బనాయింపును నిరసిస్తూ మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అలాగే ఆదివారం నాడు సైతం తెలంగాణ ప్రాంతంలోని నఅఇన్ని మండలాల్లో తమ తడాఖాను మోదీ ప్రభుత్వానికి చూపించి తీరుతామని హెచ్చరించారు.దేశ సర్కార్ తమపై ఎన్ని కుట్రలు చేసినా రాబోవు రోజుల్లో తమ ప్రభుత్వమే మరతా గద్దెనెక్కడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్,ధరావత్ తిరుపతినాయక్,మాలోతు సత్యంనాయక్,భూక్య వీరన్ననాయక్, మాలోతు రాజునాయక్,శ్రీనివాస్‌నాయక్, తిరుపతినాయక్,సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీకాంతాచారికి ఘన నివాళులు



మలిదశ ఉద్యమంలో తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారికి ఘన నివాళులు

**హుస్నాబాద్,డిసెంబరు3,ప్రభాతవార్త :** తెలంగాణ దీక్షాదివస్‌ను ఉద్యమకారరుడు కెసిర్ చేపటిటన రోజున అక్రమంగా అరెస్ట్ అయిన దాసోజు శంకరమ్మ వెంకటాచారి తనయుడు ఉస్మానియా యూనివరిసటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ తన ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని మూడు రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన మలిదవలో తొలి తెలంగాణ పోరాటయోధులు శ్రీకాంతాచారికి పట్టణ బిసి సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.శ్రీకాంతాచారి త్యాగాన్ని తెలంగాణ ఎపుడూ మరచిపోదని అందుకే తెలంగాణ ప్రాంతంలో పలు సంక్షేమపథకాలు చేపట్టి ప్రభుత్వం ముందడుగు వేసో_ందని జాతీయ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యావ్ కీర్తించారు.డిసెంబర్ 3న శ్రీకాంతచారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని టిపిసిసి సభ్యులు హుస్నాబాద్ ప్రాంత కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి,బిజెపి నాయకులు కోమటి సత్యనారాయణ,బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్‌కుమార్‌గౌడ్,కొత్తపల్లి సత్యనారాయణ,బిజెపి నాయకులు డాక్టర్ అక్కు శ్రీనివాస్,బత్తుల చంద్రమౌళి,వెంకటస్వామి, వడ్డేపల్లి మల్లేషతదితరులు పాల్గొన్నారు.

## అంతకపేట పాఠశాలలో భళా పిల్ల శాస్త్రజ్ఞులు



రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనకు ఎంపికైన అంతకపేట విద్యార్థులు

**హుస్నాబాద్,డిసెంబరు3,ప్రభాతవార్త:** సౌరనీటి శుద్ధీకరణ యంత్రాన్ని రూపొందించి ప్రదర్శించిన చిన్నారులకు వీక్షించిన పెద్దలు భళారే పిల్లలు అంటూ మెచ్చుకున్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ డివిజన్ లోని అక్కన్నపేట మండలం అంతకపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీల డిసెంబర్‌ఒకటి నుండి నేటి వరకు జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో అంతకపేట పాఠశాలకు చెందిన మిట్టపల్లి అక్షయ,తాత ఐశ్వర్యలు తాము రూపొదించిన సౌరనీటి శుద్ధీకరణయంత్రాన్ని ప్రదర్శించి అందరి మన్ననలు అందుకున్నారు.ఈ ప్రదర్శన రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైందని వీరి గైడ్ తాడ రవిందర్‌రెడ్డి చెప్పారు,ఈ చిన్నారుల ప్రతిభకు అచ్చెరువొందిన ఎంఎల్‌సి కూర రగోత్తమరెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి,జడ్పీచైర్‌పర్సన్ రోజాశర్మ,వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి,అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మీభీలూనాయక్,జడీపిటిసి సభ్యురాలు భూక్య మంగ శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రంగానాయక్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

## బియ్యం గోదాంను తరలించవద్దు

### ఆర్‌డిఓకు పిఆర్‌టియు నాయకుల వినతి

**జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని బియ్యం రైస్ గోదాంను దిగ్వాల్‌కు మార్చడంతో తాము అనేక సమస్యలకు, ఇబ్బందులకు గురవుతామని ప్రధానోపాధ్యాయులు. పిఆర్‌టియు నాయకులు జహీరాబాద్ ఆర్‌డిఓకు శనివారం మొరపెట్టుకున్నారు. పాఠశాలలకు బియ్యంను తరలించేందుకు దిగ్వాల్‌కు వెళ్లి బియ్యం తెచ్చుకోవాలంటే సమయ భావం కలుగుతుందని, పిఆర్‌టియు నాయకులు శనివారం వినతి పత్రం అందచేశారు. దిగ్వాల్‌కు తరలించిన బియ్యం గోదాంను తిరిగి జహీరాబాద్‌లోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు ఆర్‌డిఓకు వినతి చేశారు. కార్యక్రమంలో పిర్‌టియు జహీరాబాద్ అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు నర్సయ్య, మొగుడంపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిట్టి బాబు, నాయకులు విజయ్‌కుమార్, కిషన్‌చౌవాన్ తదితరులు ఉన్నారు.

### టీపీసీ ఆయుర్వేద కంపెనీలో కాజల్ అగర్వాల్ పెటుబడులు

డీ2సీ ఓమ్ని చానెల్ ఆయుర్వేద బ్రాండ్ టీపీసీ ఆయుర్వేద కంపెనీ మొదటి పెటుబడిదారుగా కాజల్ అగర్వాల్ (ప్రముఖ టాలీవుడ్ అండ్ బాలీవుడ్ నటి)తో కలిసి సిరీస్ ఏ నిధుల సేకర ణను ప్రారంభించింది. ఈ సందర్భంగా నటి అండ్ పెట్టుబడి దారి అయిన కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ తానుతన కొడుకు నీల్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు చాలా మంది తల్లుల మాది రిగా తన బిడ్డకు అతని బట్టల నుంచి అతని రోజువారీ వారి సంరక్షణ ఉత్పత్తుల వరకు సురక్షితమైన స్వచ్ఛ మైన సహజమైన వస్తువులను మాత్రమే తాను కోరుకున్నా నన్నారు.

## అసైన్డ్ భూమిని పట్టా చేసుకున్న అధికార ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి

### ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** బెజ్జంకి మండలం ముత్తన్నపేటలో దళితులకు కేటాయించిన అసైన్డ్ భూమిని తన పేరుపై పట్టా చేయించుకున్న తోటపల్లి సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావును సర్పంచ్ పదవి నుంచి తొలిగించి తగు చర్యలు తీసుకోవాలని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ముత్తన్నపేటలో సర్వే నంబర్ 252/డిలో గల మూడు ఎకరాల 35 గుంటల అసైన్డ్ భూమిని బాధ్యత గల ప్రజాప్రతినిధి పట్టా ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయపరమైన భూములే ధరణి పోర్టల్‌లో నమోదు కావడం లేదని పేద దళితులకు కేటాయించిన అసైన్డ్ భూమి నర్సింగరావు పేరిట ధరణిలో ఎలా నమోదు చేసుకున్నారని వాపోయారు. దళితులకు కేటాయించి భూమిని దొంగ చాటున పట్టా చేయించుకున్న అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. దళితులకు కేటాయించిన అసైన్డ్ భూమిని పట్టా చేసుకోవడంలో పెద్దల హస్తం ఉందన్నారు. సామాన్యుని భూమికి ప్రస్తుత పరిస్థితుల్లో భద్రత లేకుండా పోయిందన్నారు. ముత్తన్నపేట భూ అక్రమణపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి భూ కబ్జా దారులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. దళితులకు కేటాయించిన అసైన్డ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకోవడంతో పాటు ధరణిలో పేరు నమోదు చేయించుకున్న ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్సీ కమీషన్‌తో పాటు హై కోర్టులో ఫిర్యాదు చేస్తామన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టుల పంపిణీ

**కొండపాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రవీంద్రనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో టిఆర్ఎస్ పార్టీ రవీంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు కోడెల మల్లేశం అర్థిక సహాయ సహకారంతో శనివారం విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్టులను ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబా, సర్ప ంచ్ వాసరి లింగారావు, పీఎసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రావుతో కలిసి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్టులు పంపిణీ చేసిన మల్లేశంను అయన అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం మల్లేశంను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కనకరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పడిపూజ మహోత్సవానికి మల్లారెడ్డికి ఆహ్వానం



మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మల్లేష్ గురుస్వామి

**శివ్వంపేట, డిసెంబర్3 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల కేంద్రంలో ఈ నెల 19న అత్యంత వైభవోపేతంగా నిర్వహించతలపెట్టిన హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవానికి హాజరు కావాలని డాక్టరేట్ అవార్డు గ్రహీత, పూడూరు శ్రీ హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త రొండ మల్లారెడ్డికి శివ్వంపేట సన్నిధానం అయ్యప్ప స్వాముల బృందం ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ మేరకు శివ్వంపేట అయ్యప్ప స్వాముల బృందం మల్లారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. దీనికి స్పందించిన ధర్మకర్త మల్లారెడ్డి ఈ మహా పడిపూజ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని కితాబు ఇచ్చారు. పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన మహా పడిపూజ కార్యక్రమం ఏర్పాట్లపై మల్లారెడ్డి వారిని అడిగి తెలుసుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు కల్పించాలని, పూజా మహోత్సవం విజయవంతం అయ్యేవిధంగా అందరి సహకారం సూచనలు తప్పకుండా తీసుకోవాల్సిన అవసరం ఉందని వారితో మాట్లాడుతూ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి తన వంతు ఆశీర్వాదం తప్పకుండా ఉంటుందని అభిప్రాయపడ్డారు. పూజా కార్యక్రమంతో పాటు అన్నదాన వితరణ కూడా విజయవంతం అయ్యే విధంగా సేవ చేయాల్సిన అవసరం ఉందని రొండ మల్లారెడ్డి అన్నారు. రొండ మల్లారెడ్డి గురుస్వామిని కలిసిన వారిలో ఇసుగారి మల్లేష్ గురుస్వామి, వజ్జ శ్రీనివాస్‌గౌడ్, గురుస్వామి, కె. సత్యనారాయణగౌడ్ గురుస్వామి, ఇసుగారి అరుణ్ గురుస్వామి, క్యాసని వెంకటేష్ గురుస్వామి, ఇసుగారి రాము గురుస్వామి తదితరులు ఉన్నారు.

## వైభవోపేతంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



శివ్వంపేటలో పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

**శివ్వంపేట, డిసెంబర్3 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన శివ్వంపేటలో శనివారం కొంతాన్‌పల్లి సత్యనారాయణగౌడ్ గురుస్వామి నివాసంలో హరిహరుల పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం కన్నుల పుండుగగా జరిగింది. ఈ పడిపూజ మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుండి మాలాధారణ పొందిన అయ్యప్ప స్వాములు పెద్దఎత్తున రావడం జరిగింది. ఉదయం నుండి ప్రారంభమైన పడిపూజ కార్యక్రమంలో మొదటగా గణపతి పూజ, సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేసి తదుపరి శ్రీ అయ్యప్ప స్వామి వారికి అభిషేకంతో పాటు పంచామృతం తదితర పూజలు నిర్వహించారు. చాలా మంది అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ అయ్యప్ప స్వామి కీర్తనలు ఆలపించారు. పడి పాటను ఆలపిస్తూ పద్దెనిమిది మెట్ల పడిని సత్యనారాయణగౌడ్ గురుస్వామి వెలిగించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. మంగళహారతులతో స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అయ్యప్ప స్వాములతో పాటు భక్తులకు అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇసుగారి మల్లేష్ గురుస్వామి, బోళ్ల ఆంజనేయులు గురుస్వామి, రామకృష్ణాగౌడ్ గురుస్వామి, అరుణ్ గురుస్వామి, వజ్జ శ్రీనివాస్ గురుస్వామి, క్యాసని వెంకటేష్ గురుస్వామి, కృష్ణాగౌడ్ గురుస్వామితో పాటు స్థానిక నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగం విజయ వెంకటేష్, కె. రవీందర్‌గౌడ్, కొంతాన్‌పల్లి కృష్ణాగౌడ్, కె. గణేష్‌గౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను సమాజంలో ఎగతాళి చేయడం సరికాదు

### దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు : శంకర్

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : భగవంతుడు ఇచ్చిన లోపాన్ని గుర్తు చేస్తూ దివ్యాంగులను సమాజంలో కొంత మంది ఎగతాళి చేయడం మానుకోవాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండు శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 5న సిద్దిపేట కొండమల్లయ్య గార్డెన్‌లో దివ్యాంగుల అత్మగౌరవ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. వేడుకల్లో దివ్యాంగులకు ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాంపులో పరీక్షల అనంతరం మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా బ్యాటరీ వెహికిల్స్, ట్రై సైకిళ్లు, కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో యాదగిరి, భూపతిరెడ్డి, నారాయణ,రాజిరెడ్డి, కుమార్, శ్రీశైలం, మధార్, ఎల్లారెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ కమేషనరేట్ ముట్టడికి తరలి వెళ్తున్న టీపీటీఎఫ్ నాయకులు

## విద్యాశాఖ కమిషనరేట్ ముందు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీపీటీఎఫ్ నాయకులు

**కొల్చారం, డిసెంబర్3 ప్రభాతవార్త:** టీపీటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేజీబీవీ సమస్యల సాధనకై మూడు అంచెల నిరసన పోరాటంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమీషనరేట్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామ్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. యాదగిరి, ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు ఎ. శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు పి. మధుసూదన్‌రెడ్డి, డి. హీరాలాల్, బి. రాజేంద్రప్రసాద్, వి. పద్మ, జిల్లా కార్యదర్శి బి. రాజయ్యలు పాల్గొన్నారు. వీరిని పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, రెగ్యులర్ సిబ్బందిగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. గురుకుల ఉపాధ్యాయులతో సమానంగా జీతభత్యాలు చెల్లించాలన్నారు. ఆరోగ్య కార్డులను అమలు చేయాలన్నారు. సీనియారిటీని నిర్ధారించి సేవలను క్రమబద్ధీకరించాలని, పార్ట్‌టైమ్ ఉద్యోగులను ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాన్ని పెంచాలన్నారు. విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు, దుప్పట్లు సమకూర్చాలని, బోధనోపకణాలకు, పాఠశాల నిర్వహణకు, ప్రయోగశాల నిర్వహణకు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాలు తరలించడం దారుణం

### -మెదక్ అభివృద్ధి పోరాట సమితి అధ్యక్షులు హర్కార్ మహిపాల్

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్3 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంగా ఏర్పాటైన తరువాత నూతన కార్యాలయాలు తీసుకురావడం పోయి, ఉన్న కార్యాలయాలను తరలించడం దారుణమని మెదక్ అభివృద్ధి పోరాట సమితి అధ్యక్షులు హర్కార్ మహిపాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇది అధికార పార్టీ నాయకుల అసమర్థతగా ప్రజలు భావిస్తున్నారని, ఇటువంటి చర్యలను వెంటనే మానుకోవాలన్నారు. పంచాయితీ రాజ్ ఎస్ఈ కార్యాలయాన్ని సిద్ధిపేటకు తరలించే ప్రయత్నాన్ని వెంటనే మానుకోవాలన్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించాలని, లేకుంటే అఖిలపక్షంతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్3 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 9, 10, 11వ తేదీలలో జగిత్యాలలో జరిగే అఖిల భారత విద్యార్థి పరిషత్ 41వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను శనివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి భానుప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఈ రాష్ట్ర మహాసభలకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర మహాసభల్లో విద్యార్థుల సమస్యలపై తీర్మాణాలు చేసి, విద్యార్థుల సమస్యలు తీర్చడానికి భవిష్యత్తులో ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలో సభల్లో చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రతన్, శ్రీదర్, ఆర్తి, కాజల్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితబంధుకు నోచుకోని కొల్చారం మండలం

### -ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెళ్లి అనిల్

**కొల్చారం, డిసెంబర్3 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్సరం దాటిపోతుందని, నర్సాపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉంటే, ఆరు మండలాలకు దళితబంధు ఇచ్చి కొల్చారంలో మండలంలో ఏ ఒక్క గ్రామాన్ని కూడా ఎంచుకోకపోవడం సిగ్గుచేటని ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెళ్లి అనిల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అలాగే కొల్చారంలో మండలంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఎక్కడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. తక్షణమే ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కొల్చారం మండలానికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రైతుబంధును వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం దృశ్యం

**కొల్చారం, డిసెంబర్3 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో పాల్వంచ రుక్మిణి దుర్గాగౌడ్ కుటుంబ సమేతంగా శ్రీనివాస్ శర్మ, కృష్ణ శర్మల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. తదనంతరం మహిళలందరూ అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణా కృష్ణాగౌడ్, ఉప సర్పంచి చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ దేవన్నగారి శేఖర్, కారోబార్ ప్రభాకర్, రామకృష్ణయ్య గౌడ్, సోమలింగం గౌడ్, సుధాకర్ గౌడ్, రామకృష్ణ గౌడ్, వెంకట్ గౌడ్, రామాగౌడ్, పోతాగౌడ్, సత్యాగౌడ్, శ్రీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్, నారాగౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, శివకుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుంగిన వంతెనపై భయాందోళనతో ప్రయాణం

### -మరమ్మత్తులు చేయించాలని ప్రయాణీకుల వినతి

**మనూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అన్ని సక్రమంగా ఉన్న రోడ్లపై ప్రయాణం చేయడం సాహసమైన ఈ రోజుల్లో కుంగిన వంతెనపై నుంచి ప్రయాణంతో ప్రయాణీకులు భయాందోళనకు గురవుతున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...జాతీయ రహదారి 161/బి నారాయణఖేడ్-జహీరాబాద్ రోడ్డుపై మనూర్ మండలంలోని పుల్‌కుర్తి, న్యాల్‌కల్ మండలంలోని చాల్కి గ్రామాల శివారులో 4 దశాబ్దాల క్రితం మంజీర నదిపై నిర్మించిన వెంతన కుంగి పోతోంది. ఈ వెంతెన గుండానే నారాయణఖేడ్ పట్టణం నుంచి జహీరాబాద్, బీదర్ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంది. వంతెనపై నుంచి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగే వంతెన కుంగి పోవడం, వంతెన పక్కలో రోడ్డు గుంతల మయంగా మారడం ప్రయాణం సంకటంగా మారిందని ప్రయాణీకులు భయాందోళన చెందుతున్నారు. రోడ్డు దిగే పైకి ఎక్కేందుకు వాహన చోదకులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. కుంగిపోయిన వంతెనపై ప్రయాణం భారంగా మారిందని, ప్రమాదాలకు ఆస్కారం గల వంతెనకు మరమ్మత్తులు చేయించాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమ అరెస్టులు సరికాదు- టిపిటిఎఫ్

**మనూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అక్రమ అరెస్టులు సరికాదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. టిపిటిఎఫ్ రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు కెజిబివి సమస్యల పరిష్కారానికై మూడవ దశలో భాగంగా శనివారం చలో టిఎస్ డిఎస్ఇ కార్యక్రమాన్ని పురష్కరించుకుని వెళుతున్న సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రామచంద్రం, ఖమ్మం ప్రధాన కార్యదర్శి సల్వాది విజయ్‌లను అరెస్టు చేసి హైద్రాబాద్‌లోని గాంధీనగర్ పోలీసు ఠాణాకు తరలించారు. అక్రమ అరెస్టులు తగదని, కెజిబివి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ నిరసన కార్యక్రమాలు ఆగవని హెచ్చరించారు.



.విలేఖరులతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు గడిపె మల్లేష్

## ఇళ్ళులేని పేదల దరఖాస్తులు పరిశీలించాకే డబుల్‌బెడ్‌రూం మంజూరీ చేయాలి

### -సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్

**హుస్నాబాద్,డిసెంబరు3,ప్రభాతవార్త :** పేదప్రజలకు నివేశనాస్థలాలు లేక అద్దెకొంపల్లో కష్టాల కాపురం చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ఇటువంటి నిరుపేదలకు త్వరితగతిన వారి దరఖాస్తులను పరిశీలించాకే డబుల్‌బెడ్‌రూం ఇండ్లను మంజూరీ చేయాలని సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గడిపె మల్లేష ప్రభుత్వానికి సూచించారు.ఇటీవల రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈ నెల 5న హుస్నాబాద్‌ఉ పర్యటించి డబుల్‌బెడ్ రూంలను మంజూరీ చేస్తామని ప్రకటించారని అయితే ఇందులో అర్హులను ఖచ్చితంగా గుర్తించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు.గత 15 ఏళ్ళ కిందట ప్రభుత్వ పక్షాన సిపిఐ శాసనసభపక్ష నేతగా పని చేసిన మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి తన హయాంలో బస్‌డిపో దగ్గర కరీంనగర్ రోడ్‌లోని సబ్‌స్టేషన్ సమీపంలోనూ స్థలాలను కేటాయించారని అపుడూ ప్రభుత్వ పక్షాన ఇందిరమ్మఇళ్ళు, ఐఎవై, ఎమ్మెలేయ కోటాకింద ఇచ్చిన ఇళ్ళేకానీ ఇంతవరకు ఈ ప్రభుత్వం ఎలాంటివి ఇవ్వలేదని గుర్తుచేశారు.ప్రస్తుతం ఇస్తామన్నట్లుగా పేదలకు ఇళ్ళ దరఖాస్తులను ముందుగా పరిశీలించాలని పరిశీలంచిన అనంతరం రూంలను మంజూరీ చేయాలని మంత్రి హరీష్‌రావుకు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం



పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయంలో శనివారం ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో వేద పండితులు సదాశివశర్మ, సంతోష్ శర్మల పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు జ ఒగిటి శ్రీనివాస్, చింతకింది ప్రభాకర్‌లు మాట్లాడుతూ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం తరతరాలుగా వస్తున్న అనవాయితి అన్నారు. ముదిరాజ్‌ల అర్యాధ్య దైవం పెద్దమ్మ అని అన్ని వర్గాల ప్రజలను చల్లగ చూడాలని ప్రతి 5 యేండ్లకోమారు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కులపెద్దలు చెరుకు పెద్దులు, ఇట్టమైన బాలపోషయ్య, పరుకపల్లి ప్రసాద్, కొత్త బాలరాజు, ఇట్టమైన శ్రీనివాస్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అత్మ కమిటీ డైరెక్టర్‌కు సత్కారం

**కొండపాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సున్నం భాస్కర్ గజ్వేల్ డివిజన్ అత్మ కమిటీ డైరెక్టర్‌గా నియామకం కావడంతో మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు బురుగోజు బాలబ్రహ్మం, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్‌గౌడ్‌లు శనివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సాదుపల్లి కనకసేనగౌడ్, ఎస్ఎంసి చైర్మన్ బాలరాజు యాదవ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోలా స్వామి, నాయకులు అలకుంట్ల రాజయ్య, చింత భాస్కర్, ఘనమైన కనకయ్య, భూపాల్‌రెడ్డి, సార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**కొల్చారం, డిసెంబర్3 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని మండల వనరుల కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యాధికారి నీలకంఠం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఉపాధ్యాయులు కనకరాజు దివ్యాంగ విద్యార్థులకు మ్యూజికల్ చైర్, డ్రాయింగ్, సాంగ్స్, రన్నింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, మండల అభివృద్ధి కార్యాలయ సూపరింటిండెంట్ విఠల్‌నాయక్‌లు హాజరై ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు అధైర్యపడకుండా ప్రతి రంగంలో ముందుకు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తు పనులు చేసిన యువత

**మనూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** మేము సైతం అంతూ ఆ గ్రామ యువత తమ వంతు సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకువచ్చారు. మండలంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు రహదారులపై ఏర్పడ్డ గుంతలను పూడ్చేశారు. ఇటీవల ఒటర్నేట్ కనెక్షన్ కోసం గుంతలను తీసి వాటిని తిరగి పూడ్చకుండా వదిలేయడంతో అటుగా వెళ్లే వాహన చోదుకులు పాట్లకు గురవుతూ వచ్చారు. విషయాన్ని గుర్తించిన సంఘం నాయకులు తామున్నామంటూ రోడ్డుపై ఏర్పడ్డ గోతులను పూడ్చి, నిరుపయోగంగా ఉన్న బారికేడ్లను సైతం రిపేరు చేసి ఉపయోగంలోకి వచ్చేలా చేసి గ్రామస్థులచే శభాష్ అనిపించుకున్నారు.

## పోరాడి వేతనాలు సాధించిన కార్మికులు

**జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు పోరాడి తమకు రావాల్సిన వేతనాలు దక్కించుకున్నారు. వేతనాల కోసం ఆందోళనకు పూనుకున్న కార్మికుల సమ్మెకు స్పందించిన ఆస్పత్రి బాధ్యులు సంబంధిత కాంట్రాక్టరుచే రెండు నెలల వేతనాలు ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శేషుతో అందించి ఇంకా అందాల్సిన వేతనాలు వెంటనే అందిస్తానని హామి చేశారు. తమ జీతాలు వచ్చేలా కృషి చేసిన డాక్టర్ శేషుకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పెంచిన వేతనాలు అందిన ఆనందంలో కార్మికులు తీపిని పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

**ములుగు, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని జిల్లా సహకార అధికారి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్, తునికి బొల్లారం, నర్సాపూర్, సింగన్నగూడ గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను పిఎసిఎస్ సిఈఓ రమేష్‌బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిఓ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అన్నారు. కొనుగోలుకేంద్రాల ఇన్‌ఛార్జిలు మహేందర్, బీష్మ, శివ, రాజు, రైతులు ఉన్నారు.



ఖేడ్‌లో డివైడర్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## తెరాస హయాంలోనే ఖేడ్ అభివృద్ధి : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** తెరాస హయాంలోనే అన్ని రంగాల్లో ఖేడ్ ఎంతో అభివృద్ధి చెందిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని ఖేడ్ పట్టణంలో డివైడర్, లైటింగ్, సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపాలిటీ పట్టణాన్ని అభివృద్ధి కొరకు నిధులు కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రుబీనా బేగం నజీబ్, వైస్ ఛైర్మన్ అహీర్ పరశురాం, జడ్పీటీసీలక్ష్మీబాయి రవీందర్‌నాయక్, ఎ.ఎం.సీ వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జీ, కౌన్సిలర్లు మజీద్, పుటాల కవిత విఠల్, మూడ సంధ్యారాణి రామకృష్ణ, ఖేడ్ మండల తెరాస నాయకులు పరమేష్,ఎంపీటీసీ నారాయణ నాయక్, ఖేడ్ పట్టణ తెరాస నాయకులు బాదల్‌గామ్ నగేష్ గుప్త, కొమ్ము శేఖర్, గోపాల్, తుకారాం అంజిరెడ్డి, తెరాసవి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్వర్ణకారులకు సహాయసహకారాలు అందించాలి



మండల అధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**సదాశివపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని స్వర్ణకారులు శనివారం తమ దుకాణాలను మూసి వేసి నిరసన వ్యక్తం చేసి గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి ర్యాలీగా బయలుదేరి మండల అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్పోరేట్ జ్యువెలర్స్ వ్యవస్థ వలన చాలా మంది స్వర్ణకారులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. స్వర్ణకారులు ఆర్థిక భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారులకు సహాయసహకారాలు అందించి ఆదుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అధ్యక్షులు నరసింగరావు, శ్రీనివాస్‌చారి, నాగభూణం, అంబాదాస్, బాలరాజు, శేఖర్, నరసింహచారి, మనోహర్, సందీప్, శ్రీకాంత్, ఆంజనేయులు, చిన్న, మధు, కన్నా, రామచంద్రయ్య, సర్వ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారికి ఘన నివాళి



శ్రీకాంతాచారికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, డిసెంబర్ 3,ప్రభాతవార్త:** మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని శనివారం నూతనంగా ఏర్పడిన అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని మండల విశ్వకర్మ కుటుంబ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించిన అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన రాజకీయ సమితి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి మధు భూంపల్లి, మిరుదొడ్డి మండల అధ్యక్షులు రాచపల్లి శ్రీదరాచారిలు మాట్లాడుతూ శ్రీకాంతాచారి అశాయలకనుగునంగా విశ్వకర్మలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాంతాచారి కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందే తప్ప ఒరిగిందేమిలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేయని వారు నేడు మంచి మంచి పదవుల్లో ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంతాచారి తల్లికి నామినేటేడ్ పోస్టు ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామిగౌడ్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, చంద్రం, క్రిష్ణ, శ్రావణ్, మధు, వివిధ గ్రామల విశ్వకర్మలు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ విచారణ చేపట్టాలి

### బిజెపి నాయకుల డిమాండ్



తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**బెజ్జంకి, డిసెంబర్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులో 252/ డి సర్వేనంబరులో గల 3 ఎకరాల 30 గుంటల అసైన్డ్ భూమి ఇటీవల కాలంలో చట్ట విరుద్ధంగా తోటపల్లి గ్రామ సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయప్రకాష్‌రావుకు బిజెపి నాయకులు దోనె అశోక్, జయచంద్ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గైని రాజు, బండిపల్లి సత్యనారాయణ, బోయినపల్లి వరుణ్‌రావు, బండిపల్లి సత్యనారాయణ, జ్యోతి, సంఘ రవి, వడ్లూరి శ్రీనివాస్, ఇస్కిల్ల సాగర్, దేవిశెట్టి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

### అట్లాస్ చిరోప్రాక్టిక్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

భారతదేశంలో సుప్రసిద్ధ చిరోప్రాక్టికి ఆరోగ్య సంరక్షణ సేవల ప్రదాత అట్లాస్ చిరోప్రాక్టిక్ అండ్ వెల్‌నెస్ హైదరాబాద్‌లో తమ మొదటి, భారతదేశంలో ఐదవ కేం ద్రాన్ని నేడు ప్రారంభించింది. ఇప్పటికి సంస్థ బెంగళూరు, చెన్నైలలో తమ కేంద్రాలను నిర్వహి స్తుంది. తమ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా మరికొన్ని కేంద్రాలను సంస్థ ఇతర ప్రాంతాలలో సైతం ప్రారం భించనుంది. చిరో ప్రాక్టిక్ హెడ్, అటాన్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రతాప్ అడ్డగీతల మాట్లాడుతూ ఇది తనకు చాలా ప్రత్యేకమైన రోజు. ఎదుకంటే ఒదశాబ్దం క్రితం సరిగ్గా ఇదే రోజు చిరో ప్రాక్టికి డాక్ట ర్‌గా కేరీర్ ప్రారంభించాను.

## దివ్యాంగులు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు

### అదనపు కలెక్టర్ రాజర్షి షా

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** దివ్యాంగులు సవ్యాంగులకు ఏమాత్రం తీసిపోరని ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్మాలను సాధించాలని అదనపు కలెక్టరన రాజర్షి షా హితవు పలికారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు వైకల్యంతో కృంగిపోకుండా మేము ఏదైనా సాధించగలమన్న పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలన్నారు. దివ్యాగులు అన్ని రంగాల్లో రాణిస్తు వారి నైపుణ్యాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. లక్ష్యానికి వైకల్యం అడ్డుకారాదన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం ఎన్నో రకాల సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో వారి కోట మేరకు వారికి కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైకాల్యంతో ఉన్న దివ్యాంగులు కృంగిపోకుండా సాధించాలనే తపన ఉన్నప్పుడే రాణించగలుతున్నారు. వచ్చిన అవకాశాలనున అందిపుచ్చుకుని ఉన్నతంగా ఎదగాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హనుమంతరావు మాట్లాడుతూ దివ్యాంగులు అన్నింటా ముందుండాలని, వారికి ఎలాంటి న్యాయ సహాయం అవసరం ఉన్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలో సంప్రదించాలని తెలిపారు. అనంతరం శారీరక వైకల్యం గల ముగ్గురు దివ్యాగులకు రెట్రో ఫిట్టేడ్ స్కూటీలు, అందుడైన దివ్యాంగులు ఒకరికి ల్యాప్‌టాప్, ఒకరికి 4జి మొబైల్ ఫోన్ అందజేశారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని దివ్యాగులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని, పద్మావతి, మెప్మ పిడి గీత, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, ఆయా శాఖల అధికారులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లాకు చెందిన (16) దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకాల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఫారం-2 లో ఈనెల 20 లోగా కమిషనర్, ఉప కమిషనర్ దేవాదయ ధర్మాదయ శాఖ, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సంగారెడ్డి జిల్లా మనూరు మండలం బోరంచ గ్రామం శ్రీ పోచమ్మ దేవాలయం, కంగ్టి గ్రామ శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం, సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం, రాయికోడ్ గ్రామం శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయం, నారాయణఖేడ్ గ్రామ శ్రీ రామ మందిరం, పుల్కల్ మండలంలో పుల్కల్ గ్రామ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, శ్రీ పోచమ్మ దేవాలయం, ముదిమాణిక్యం గ్రామ శ్రీరామాలయం, చెక్రియాల్ శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ, అందోల్ గ్రామంలోని శ్రీ రంగనాథ్ స్వామి దేవాలయం, సదాశివపేట గ్రామం శ్రీ ఈశ్వర మార్కండేయ మందిరం, శ్రీ హనుమాన్ దేవాలయం (లోపలికోట), ఝరాసంగం, మండలం కొల్లూరు గ్రామ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, కొండాపూర్ మండల అనంతసాగర్ గ్రామ శ్రీ కోనేటి రాయుని ఆలయం, పటాన్‌చెరు మండలం లక్డారం, గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సంగారెడ్డి మండల రాజంపేట గ్రామ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్‌ను సంప్రదించవచ్చని సూచించారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే

**గుమ్మడిదల, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలం వీరన్న గూడెం గ్రామంలోని మొహమ్మద్ నబి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న పటాన్‌చెరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్పందించి తన సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పొన్నబోయిన వేణు, పొన్న బోయిన లక్ష్మీనారాయణ, డి కుమార్ ఉపసర్పంచ్, వార్డు మెంబర్ పీ మోహన్, ఎస్కే షఫీ, పాశు పి సత్యనారాయణ, పి శేఖర్ ఏం చందు ఎస్కే షరీఫ్, పి రాజు, కే కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు టి అశోక్, మొహమ్మద్ నబి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిగరేట్, పొగాకు, గుట్కాలపై అవగాహన సదస్సు

**కొండాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పొగాకు, బీడీ, చుట్ట, సిగరేట్, జరదా, తంబాకు, పాన్ మసాలా వంటి వాటిని ఉపయోగించరాదని శనివారం జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్‌రెడ్డి, యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు, బీడీ చుట్ట, సిగరేట్, జరదా, తంబాకు, పాన్ మసాలా లాంటి వాటిని వాడడం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్ నోటి క్యాన్సర్, శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. పొగాకు వాడకానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం రూ. 200 జరిమానా విధిస్తారన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లను అడ్వర్టైజలను వేయడం సెక్షన్ 5 ప్రకారం రెండు సంవత్సరాల పాటు జైలుశిక్ష విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంచార్జి కమిషనర్‌గా మల్లారెడ్డి

**జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ ఇంచార్జి కమీషనర్‌గా జి మల్లారెడ్డి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లారెడ్డిని కార్యాలయ సిబ్బంది పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. మల్లారెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ కమీషనర్‌గా కొన సాగుతూ జహీరాబాద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యలు నిర్వహించిన డి సుభాష్‌రావు ఏసీబ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన విషయం పాఠకులకు విధితమే.

### ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్

జహీరాబాద్ మున్సిపల్ ఇంచార్జి కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

## శామీర్‌పేటలో ఘనంగ జరిగిన బొడ్రాయి

**శామీర్‌పేట, డిసెంబరు 3, ప్రభాతవార్త**

శామీర్‌పేట గ్రామంలో బొడ్రాయి వద్ద నూతన బొడ్రాయి (నాబిశిల) ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఉదయం ఘనంగ కన్నుల పండుగగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తజనం విచ్చేసి దర్శించుకున్నారు. ఆ తరువాత గ్రామ పరిధిలో ఉన్న శ్రీముత్యాలమ్మ ఆలయం వద్ద పోతలింగరాజు విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజుల నుంచి ప్రధాన పూజారి జి.మురళిధర్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు ప్రతిష్టల సందర్భంగ యజ్ఞ,హోమం పూజలు, ప్రత్యేక పూజలు ఘనంగ నిర్వహించి బొడ్రాయి,పోతలింగరాజుల ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు బొడ్రాయి,పోతలింగరాజుల నాభిశిల ప్రతిష్టల సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి, పాలకవర్గం వారి ఆధ్వర్యంలో ప్రతిష్టల పూజలు జరిగాయి. బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, సర్పంచు వి.బాలమణి, ఎంపిటిసి డి.సాయిబాబు, ఉపసర్పంచు ఎన్.రమేశ్, పలువురు వార్డుసభ్యులు,కోఆప్షన్‌సభ్యులు, గ్రామ మాజీ సర్పంచులు బి.కిషోర్‌యాదవ్, డి.అరుణ్‌కుమార్, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, శ్రీకట్టమైసమ్మ ఆలయ చైర్మన్ బి.ప్రభాకర్‌యాదవ్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పలు పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్దన్‌రెడ్డి విచ్చేసి దర్శించుకున్నారు. ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ శామీర్‌పేట గ్రామంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### -టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ సుంచు నరేందర్

**గజ్వేల్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో కెజిబివి ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేస్తున్న ఛలో డిఎస్ఈ హైద్రాబాద్ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్‌ను రాష్ట్ర కార్యాలయంలో అప్రజాస్వామికంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ హక్కుల సాధనకై చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయడం ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ స్పందించి కెజిబివి ఉద్యోగుల సమస్యలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రాంచంద్రం, జోన్ కో-కన్వీనర్ విద్యాసాగర్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళ నాగరాజు, ములుగు మండల బాధ్యులు అక్కారం రాజయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీల పంపిణీ

**గజ్వేల్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):**

గజ్వేల్ పట్టణంలో జరుగుతున్న వైవి.నాగచైతన్య స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు కొమ్ము నరేష్, అరుణ్, కురాకుల శ్రీను, ఊడెం మహిపాల్‌రెడ్డి, జంగం ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ జెర్సీలను వంటేరు ప్రతాప్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 100కు పైగా టీంలు పాల్గొన్న సందర్భంగా క్రీడాకారులందరికీ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రతి క్రీడాకారుడు క్రీడల్లో తమ ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి పేరు తేవాలన్నారు. అనంతరం మలిదశ తొలి ఉద్యమకారుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకులు ఖాజా విరాసత్‌అలీ, తెరాస పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కొల్గూరు సర్పంచ్ మల్లం రాజు, లింగోజీ, ఉమర్, అహ్మద్, హన్మంతరెడ్డి, నరేష్, రాజుయాదవ్, కన్నా, సంతోష్, అంజి, స్వామి, చంద్రం, అరుణ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి

**గజ్వేల్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** మలిదశ తెలంగాణ విద్యార్థి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని శనివారం గజ్వేల్ పట్టణంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిగుప్త, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, తెరాసవి పట్టణ అధ్యక్షుడు కటకం నర్సింహ్మ, నాయకులు పాల్గొన్నారు.

### స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో...

రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణంలో శనివారం స్వర్ణకారులు దుకాణాలను మూసివేసి స్థానిక స్వర్ణకార సంఘం కార్యాలయంలో శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డీఒ, తహసీల్దార్, గడా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్వర్ణకారులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్ సంస్థలు స్వర్ణాభరణాలను విక్రయించడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వర్ణకారులు జీవనోపాధి కరువై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. సాంప్రదాయబద్ధంగా వివాహ కార్యక్రమాలకు పుస్తె, మెట్టెలు, ప్రధానం తదితరమైన ముఖ్యమైన వాటిని కార్పోరేట్ జూవెలరీ దుకాణాల్లో విక్రయించకుండా స్వర్ణకారులే తయారు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. 50 ఏళ్ళు నిండిన స్వర్ణకారులకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు తిప్పోజు మురళీధర్‌చారి, ప్రధాన కార్యదర్శి అనంతోజు ఆంజనేయులుచారి, ఉపాధ్యక్షులు సత్యంచారి, నాయకులు శ్రీనివాస్‌చారి, వెంకటేశంచారి, రామచంద్రచారి, వెంకటరమణాచారి, సుదర్శన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూదేకుల హాజిమియా గజ్వేల్ పట్టణంలో ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా అతని భార్య సాహెద, పిల్లలు సానియా, సాదుల్లా, నాజియాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాణే మైత్రి అసోసియేషన్ సభ్యులు అడప ప్రవళిక, బండ్ల స్వామి, కాల్వ రవికుమార్‌లు కాశిరెడ్డిపల్లిలోని హాజిమియా కుటుంబసభ్యులను పరామర్శించి నిత్యావసర సరుకులు, రూ.2వేల నగదు సహాయాన్ని అందించారు. కడు పేదరికంలో ఉన్న ఈ కుటుంబాన్ని మానవతావాదులు, ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

### -రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. 17 ఏళ్ళు నిండిన వారు ముందుగానే తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించారన్నారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో చూసుకోవాలని లేకపోతే స్థానికంగా ఉన్న మీసేవ లేదా ఇంటర్నెట్ సెంటర్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ఈనెల 8వ తేదీ చివరి తేదీ అన్నారు.

## శ్రీకాంతచారి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలి

**శామీర్‌పేట, డిసెంబరు 3, ప్రభాతవార్త**

తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజి శ్రీకాంతచారి విగ్రహం ఏర్పాటు కోసం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలం కేటాయించాలని మూడుచింతలపల్లి మండల విశ్వకర్మ సంఘం నాయకులు మండల తహసీల్దార్ వాణిరెడ్డికి వినతిపత్రం అందజేసి కోరారు. శనివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్‌చారి వర్దంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి విశ్వకర్మ సంఘం మండల నాయకులు నివాళులు అర్పించారు. ఆ తరువాత మూడుచింతలపల్లి మండల తహసీల్దార్‌ను కార్యాలయంలో కలిసి శ్రీకాంతచారి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని తహసీల్దార్‌ను కలిసి కోరారు. అయితే మూడుచింతలపల్లి మార్కెట్ యార్డు (అంగడి) వద్ద లేదా, పోతారం చౌరస్తా వద్ద శ్రీకాంతచారి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని తహసీల్దార్‌ను కలిసి వారు కోరారు. తెలంగాణ సాధనలో శ్రీకాంత్‌చారి బలిదానం కీలకంగ మారటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు గుర్తు చేశారు. తెలంగాణ మలి ఉద్యమంలో విద్యార్థి నాయకుడు శ్రీకాంత్‌చారి తెలంగాణ సాధన కోసం ప్రాణాన్ని వదిలి తెలంగాణ చరిత్రలో నిలిచారని అన్నారు. శ్రీకాంత్‌చారి విగ్రహం ఏర్పాటుకు తమకు స్థలం కేటాయించాలని విశ్వకర్మ సంఘం మండల నాయకులు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ఆ సంఘం అధ్యక్షులు కె.బాలకృష్ణ, పలువురు మండల నాయకులు, వివిధ గ్రామాల విశ్వకర్మ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ మలిదశ విద్యార్థి నాయకుడు కాసోజి శ్రీకాంత్‌చారి వర్దంతి సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్,పలువురు నాయకులు శ్రీకాంత్‌చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శనివారం శామీర్‌పేటలో తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్‌చారి 13వ వర్దంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## శ్రీకాంతాచారికి ఘన నివాళి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి విద్యార్థి అమరుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి సందర్భంగా శనివారం హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ ప్రాణ త్యాగానికి కూడా వెనకాడకుండా రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందడుగు వేసి ఉద్యమానికి ఊపిరిపోసిన విద్యార్థి అమరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నవీన్, అఖిల్, సతీష్, రఘు, శ్రీకాంత్, సంతు, మని, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### కెజిబివి ఛలో డైరెక్టరేట్ లో టిపిటీఎఫ్ నాయకుల అరెస్ట్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** కెజిబివి సమస్యల పరిష్కారానికి టిపిటిఎఫ్ తలపెట్టిన మూడవ దశ పోరాటం ఛలో డైరెక్టరేట్‌లో సంగారెడ్డి నాయకులను డైరెక్టరేట్ వద్ద అరెస్ట్ చేశారు. కెజిబివి వ్యవస్థలో రెవన్యూ విధానం తొలగించాలని, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేయాలని, సిబ్బందికి చెల్లించాలని, గురుకుల మాదిరిగా అన్ని రకాల పోస్టులను కేటాయించాలని ప్రధానమైన డిమాండ్‌లతో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో డైరెక్టరేట్ కార్యక్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని నాయకులు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, లక్ష్మయ యాదవ్, భాస్కర్, కంరోద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్ బిచ్చయ్య, జిలాల్లా కార్యదర్శి ఇర్షాద్, ఉపాధ్యాయ మాజీ సంపాదక సభ్యులు రాంచందర్ భీంవంశీ, సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, కిష్టయ్య, రాయికోడ్ అధ్యక్షులు చంద్రశేఖర్, పుల్కల్, అధ్యక్షులు జయకృష్ణ, సదాశివపేట అధ్యక్షులు శివశంకర్, దుర్గం పండరీ, నర్సింగ్ పవార్ కెజిబివి సిబ్బంది మొదలుగువారు అరెస్ట్ అయ్యారు.

## 6న టీయు డబ్ల్యూజే సమావేశం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజెఐజెయు) సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం సంగారెడ్డిలో జరుగుతుందని జిల్లా అధ్యక్షులు బంగారు యాదగిరి తెలిపారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో జర్నలిస్టుపై జరుగుతున్న దాడుల గురించి, అర్హులకు ఇళ్ల స్థలాల గురించి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గం ఎన్నికైన తర్వాత తొలి సమావేశం కావడంతో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ఆయన చెప్పారు. సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కమిటీలో ఉన్న ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అంతా పాల్గొనాలని యాదగిరి విజ్ఞప్తి చేశారు.

## ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

### భారతీనగర్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో సుమారు 20 లక్షలతో సిసి రోడ్ల పనులను శనివారం భారతీనగర్ కార్పొరేటర్ వి సింధుఆదర్శ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రోడ్ వేసేటప్పుడు స్లోప్ చెక్ చేసుకుని నీటి కనెక్షన్, డ్రైనేజ్ కనెక్షన్లు నష్టం కాకుండా చూడాలని కాంట్రాక్టర్‌నీ, కార్పొరేటర్ కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా చేపట్టడం జరుగుతుందన్నారు. సిసి రోడ్ల పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులనున ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ రమేష్, జలమండలి ఏఈ సుబ్రమణ్యం, కాలనీ టీఆర్ఎస్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్, సెక్రెటరీ కుమార్, వార్డు మెంబర్ తిలవాత్, నాయకులు సంపత్, చిన్న, కాలనీ ప్రెసిడెంట్ బాలయ్య, సుబ్బారావు, రవి, నరేందర్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు కుమ్మరి నర్సింలు

**గుమ్మడిదల, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు కుమ్మరి నర్సింలు డిమాండ్ చేశారు. శనివారం గుమ్మడిదల మండల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం తోటి వికలాంగులకు శాలువాలతో సన్మానించి ఈ సందర్భంగా అర్హులైన వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం డబల్‌బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరారు. అంగవైకల్యం సర్టిఫికెట్‌లేని వారు తన్నను సంప్రదించాలని సంబంధిత అధికారులతో మాట్లాడి పర్సంటేజ్‌లను భట్టి సర్టిఫికెట్లను మంజూరు చేయిస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఆంజనేయులు యాదవ్, మంద భాస్కర్‌రెడ్డి, వివేకానంద స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భిక్షపతిరెడ్డి, వివిధ గ్రామాల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### -సర్పంచ్ భాగ్యబిక్షపతి



ఓటు హక్కు నమోదు చేయిస్తున్న సర్పంచ్ భాగ్యబిక్షపతి

**మర్కుక్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):** 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సర్పంచ్ భాగ్యబిక్షపతి సూచించారు. శనివారం మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకత, ప్రాధాన్యతను వివరిస్తూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు అనేది ఆయుధం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములను కాపాడాలి

**శామీర్‌పేట, డిసెంబరు 3,ప్రభాతవార్త**

దేవరయాంజాల్‌లోని దేవాలయ భూములు కబ్జాలకు గురై అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు వెంటనే వాటిని అరికట్టాలని, దేవాలయ భూములను కాపాడాలంటూ తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ దేవాలయ భూములు సర్వేనెంబరు 639,640లలో గల దేవాలయ భూమి సుమారు 15ఎకరాల వరకు ఉందని, ఆ భూమిలో వందలాదిగ గుడిసెలు వేస్తూనే పక్కా ఇళ్ల నిర్మాణాలు కూడ జోరుగా సాగుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకవెళ్లటం జరిగిందని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు.